ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
ఆదివారం | 05 ఏప్రిల్, 2026 | పేజీలు : 08

## ఆదర్శ వివాహం చేసుకోవడం అభినందనీయం




వివరాలు మెయిన్‌లో...

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు



కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజా పక్షం/పెద్దపల్లి :** రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పట్టిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రోడ్డు ప్రమాదాల నియంత్రణ చర్యల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణ లక్ష్యంగా రంగంపల్లి రోడ్డు , మార్కెట్ యార్డ్, కునారం రోడ్డు, సుల్తానాబాద్ లోని వివిధ ప్రాంతాల వద్ద మీడియన్ ఓపెనింగ్ లను 10 రోజుల పాటు క్లోజ్ చేసి పరిశీలించాలని కలెక్టర్ సూచించారు.రాంగ్ రూట్ ప్రయాణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నందున, వీటి నివారణకు సాంకేతిక పరిజ్ఞానం వాడుకోవాలని, రాంగ్ రూట్ లో ప్రయాణించే వాహనదారులకు భారీ జరిమానాలు విధించాలని అన్నారు.రహదారి పక్కన ఇట్టుక బట్టీల వద్ద వేగం నియంత్రించేందుకు రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. రాఘవపూర్, సబ్బితం గ్రామాల వద్ద మెయిన్ రోడ్డుకు జీబ్రా క్రాసింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. మంథని ఫ్లైఓవర్ వద్ద అవసరమైన చోట కాన్వెక్స్ మిర్రర్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఈఈ ఆర్ అండ్ బి భావ్ సింగ్, ట్రాఫిక్ సిఐ రమేష్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## క్యాతనపల్లిలో బిఆర్ఎస్, సిపిఐ కూటమి విజయం




**ప్రజాపక్షం / క్యాతనపల్లి** :క్యాతనపల్లి మున్సిపాలిటీలో బిఆర్ఎస్‌సిపిఐ కూటమి విజయం సాధించడం రాబోయే అసెంబ్లీ ఎన్నికల విజయానికి సంకేతమని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పేర్కొన్నారు. శనివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కౌన్సిల్‌లో స్పష్టమైన మెజారిటీ ఉన్నప్పటికీ కూటమి విజయాన్ని అడ్డుకోవడానికి కాంగ్రెస్ నాయకులు కుట్రలు, బెదిరింపులు, లాఠీచార్జీలకు దిగారని ఆరోపించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా కౌన్సిలర్ల నిబద్ధతతో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను కైవసం చేసుకున్నామని తెలిపారు. మంత్రి వివేక్ ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసేలా వ్యవహరించారని మండిపడుతూ, మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ గెలుపు అసెంబ్లీ ఎన్నికలకు మలుపు అవుతుందని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అనగా, ధర్మం గెలిచిందని ఎమ్మెల్యే కోవ లక్ష్మి స్పష్టం చేశారు. అనంతరం విజయం సాధించిన కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలవేన శంకర్, ఏఐటియుసి అధ్యక్షులు సీతారామయ్య, జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు, మున్సిపల్ చైర్మన్ గోడిసెల సంధ్యారాణి, రాజరమేష్, వైస్ చైర్మన్ మిట్టపల్లి సరిత, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఆసుపత్రి పనులు నాణ్యతగా, ప్రణాళికాబద్ధంగా పూర్తి

### సిర్పూర్ శాసన సభ్యుడు పాల్వాయి హరీష్ బాబు



**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :**కాగజ్ నగర్ పట్టణంలోని ఎల్లగౌడ్ తోటలో నిర్మిస్తున్న 100 పడకల ఏరియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులను నాణ్యతతో పాటు భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని సిర్పూర్ శాసన సభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఆదేశించారు. శనివారం ఆయన ఆసుపత్రి నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సైట్ ఇంజనీర్లకు పలు సూచనలు చేస్తూ.. ఆసుపత్రి భవనం పటిష్టంగా ఉండటంతో పాటు రోగులకు అన్ని రకాల వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అనంతరం పెంచికల్‌పేట మండలం ఎల్లూర్ ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ బారిన పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను ఎమ్మెల్యే పరామర్శించారు. ఆసుపత్రి సిబ్బంది, డాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా.. తన కృషితో కొత్త ఎక్స్రే మిషన్ మంజూరైందని, మరిన్ని అదనపు సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. పట్టణ ప్రజలు ఆసుపత్రిలోని వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ అవినాష్, డాక్టర్ విజయ్, డాక్టర్ మహేష్, డాక్టర్ అరుణ్, దయాలసిస్ టెక్నీషియన్ శివ, ఆయుష్మాన్ భారత్ ఇంచార్జి సందీప్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.




## కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యంగా పని చేయాలి

### టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్‌పిలుపు

**ప్రజాపక్షం/ఆదిలాబాద్:** కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, పార్టీ బలోపేతానికి కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నూతన కార్యవర్గ మొదటి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతనంగా నియమితులైన ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, అధికార ప్రతినిధులకు నియామక పత్రాలు అందజేసి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల పార్టీ అని, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు పెద్దపీట వేస్తుందని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మూడు జిల్లాలకు ఆదివాసీ గిరిజనులను అధ్యక్షులుగా నియమించడమే ఇందుకు నిదర్శనమన్నారు. జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, విమానాశ్రయ ఏర్పాటుతో పాటు నూతన పారిశ్రామిక డారిడార్‌ను తీసుకువస్తామని హామీ ఇచ్చారు. బీజేపీ మతోన్మాద రాజకీయాలను అడ్డుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ వంటి పథకాలను ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందని వివరించారు. జిల్లా అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ మాట్లాడుతూ.. కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని కోరారు. జిల్లాకు యూనివర్సిటీ, ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయాలని ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్‌కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ జనరల్ సెక్రటరీ సచిన్ సావంత్, నాయకులు ఇంద్రకరణ్‌రెడ్డి, సోయం బాపురావు, రాథోడ్ బాపురావు, వేణుగోపాలాచారి, కంది శ్రీనివాస్‌రెడ్డి, ఆదే గజేందర్, శ్యామ్ నాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనుషా సతీష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నరసయ్య, గంద్రత్ సుజాత, తుల అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుమధ్యలో ఎయిర్ వాల్వ్

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని వడ్డెర కాలనీ రహదారిలో వాటర్ గ్రిడ్ ఎయిర్ వాల్వ్ వాహనదారులకు తీవ్ర ఇబ్బందిగా మారింది. రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్న నేపథ్యంలో, ఎస్సారెస్పీ చిన్న కాలువ సమీపంలో రోడ్డుమధ్యలో ఉన్న ఎయిర్ వాల్వ్ రాత్రివేళల్లో కనిపించక ప్రమాదాలకు దారి తీసే పరిస్థితి ఏర్పడింది.ఈ సమస్యపై కాలనీవాసులు,వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తూ, ప్రమాదాలు జరగక ముందే చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు. దీనిపై ప్రజాపక్షం రిపోర్టర్ ఫోన్ ద్వారా వాటర్ గ్రిడ్ ఏఈ మల్లేశంను వివరణ కోరగా మిషన్ భగీరథ పైప్‌లైన్‌కు సంబంధించిన ఎయిర్ వాల్వ్‌ను వారం రోజుల్లో రోడ్డుకిందికి మార్చి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

# ఏకగ్రీవంగా ఎన్నికైన మెట్‌పల్లి మున్సిపల్ కార్మిక సంఘం

**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** మెట్‌పల్లి మున్సిపల్‌లో పనిచేస్తున్న కార్మికులు సమావేశమై నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షుడిగా లంక శ్రీకాంత్, ఉపాధ్యక్షుడిగా ఉల్లెందుల శ్రీనివాస్, కార్యదర్శిగా అంతడుపుల అనిల్, సహాయ కార్యదర్శిగా లింగంపల్లి రజిత, కోశాధికారిగా లంక సంజీవ్ ఎన్నికయ్యారు.కమిటీ సభ్యులుగా పి. గంగాధర్, వి. నరేష్, తాండ్ర సుమన్, ఎల్. మహేష్, ఎండి షాకిల్, టీ. నవీన్, మధురమ్మ, పొట్ట శేఖర్‌లను కూడా ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీసభ్యులనుసాలువాలతోసత్కరించారు .ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు.నూతన కార్యవర్గానికి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, కమిషనర్ స్పందన, ఏఐటీయూసీ మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎండి ఉస్మాన్, మున్సిపల్ సిబ్బంది, కార్మికులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఉపాధి హామీ పనులు పరిశీలన



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలం అనంతారం గ్రామంలో ఉపాధి హామీ పనుల శనివారం గ్రామ సర్పంచ్ బత్తిని రవీన మహేష్, ఉప సర్పంచ్, గ్రామ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శితో కలిసి ఉపాధి హామీ పనులను, కూలీల పని కొలతలను పరిశీలించారు. గ్రామ కార్యదర్శి ఇటీవల ఉపాధి హామీలో వచ్చిన కొత్త నియమ నిబంధనల మార్పుల గురించి ఉపాధి హామీ కూలీలకు పూర్తిగా వివరించారు. కొలతల అటెండెన్స్ విషయములో ప్రతి ఒక్కరు సహకరించాలని కార్యదర్శి తెలిపారు. వేసవికాలం కాబట్టి అందరు తగు జాగ్రత్తలు పాటిస్తూ ఉపాధి హామీ పనులు చేయాలని గ్రామ సర్పంచ్ బత్తిని రవీనా మహేష్ కూలీలకు సూచించారు. అనంతారం గ్రామ ఉప సర్పంచ్, గ్రామ పాలకవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ద్రోహి సిఎం రేవంత్ రెడ్డి

## మాజీ జెడ్‌పిచైర్ పర్సన్ దావ వసంత

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:**తెలంగాణ ద్రోహి సిఎం రేవంత్ రెడ్డి అని జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ డావ వసంత ఆరోపించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ భవన్ లో శనివారం వసంత విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. వార్డు సభలు, గ్రామసభల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని విమర్శించారు.ప్రజలను మభ్య పెట్టేందుకు మాత్రమే సీఎం రేవంత్ రెడ్డి వార్డు సభలు, గ్రామసభలు పెడుతున్నారని మండిపడ్డారు.రెండు సంవత్సరాల కాలంలోనే ప్రజలలో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందన్నారు.మా పార్టీ సర్పంచులు, కౌన్సిలర్లు వార్డు సభలు, గ్రామసభలకు వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రభుత్వ పాలన పారదర్శకంగా, ఆదర్శంగా ఉండాలని హితవు పలికారు.కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణకు తెలంగాణ ద్రోహి ముఖ్యమంత్రిగా ఉండడం మన దౌర్భాగ్యమన్నారు.ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఎంతవరకు అమలయ్యాయని చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వం పై, ప్రభుత్వ అధికారులపై ఉందన్నారు.బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు అండగా ఉంటుందన్నారు.ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వర్ రావు,కౌన్సిలర్లు హరీష్, దేవేందర్ నాయక్, నాయకులు మహిపాల్ రెడ్డి ,తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్‌ని అధికారంలోకి తీసుకొచ్చిన నాయకుడు రేవంత్ రెడ్డి

## జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య



**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకవచ్చిన గొప్ప నాయకుడు రేవంత్ రెడ్డి అని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నందయ్య విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడిగా కాకముందు రాష్టంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి వెంటిలేటర్ పై ఉన్న రోగిలా ఉండేదని అలాంటి పరిస్థితుల్లో ఉన్న పార్టీని బతికించి ఏకంగా అధికారంలోకి తీసుకవచ్చిన వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి అని వివరించారు. నాలుగు దశాబ్దాలుగా నేను జీవన్ రెడ్డి వెంటనే ఉన్నానని, పార్టీ ఏరోజు కూడా ఇబ్బంది పెట్టలేదని గౌరవంగానే చూసిందన్నారు. రాజకీయంగా ఎంతో అనుభవం ఉన్న జీవన్ రెడ్డి ఏ కార్యకర్తను కూడా జగిత్యాల ను దాటినివ్వలేదని ఆరోపించారు.గత 20 సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీని విమర్శించిన జీవన్ రెడ్డి ఈరోజు కాళేశ్వరం లేకపోతే తెలంగాణనే లేదు అనే విధంగా మాట్లాడడం ఎంతవరకు సమంజసమన్నారు.నెల రోజులలోనే బిఆర్ఎస్ పై జీవన్ రెడ్డికి ఇంత ప్రేమ వచ్చిందో ఆయనకే తెలుసునన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు దిగిపోవాలి. సంక్షేమ పథకాలు అమలు చేసినందుకా అని జీవన్ రెడ్డిని నందయ్య ప్రశ్నించారు. మంత్రి పదవి ఇచ్చి ఉంటే మీరు పార్టీకి రాజీనామా చేసేవారు కాదు కదా అని జీవన్ రెడ్డి ని సూటిగా డీసీసీ ప్రశ్నిస్తూ విమర్శలు వర్షం కురిపించారు.ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీతో జీవన్ రెడ్డి కలిసి పని చేయాలని కోరుతున్నామన్నారు.ఈసమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, పిసిసి కార్యదర్శి గిరి నాగభూషణం, మార్కెట్ చేర్మన్ నారాయణ రెడ్డి, ఎన్నారై సెల్ కన్వీనర్ చాంద్ పాషా, మైనారిటీ జిల్లా అధ్యక్షులు మన్సూర్ కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ, కరుణ, శాంతిని కోరుకున్న కరుణామయుడు ఏసు ప్రభువు

## - సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం

**ప్రజాపక్షం/పెద్దపల్లి :**ప్రేమ కరుణ శాంతిని కోరుకున్న గొప్ప కరుణామయుడు ఏసుప్రభువు అని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. శనివారం రోజున పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఇండియన్ మిషన్ హై స్కూల్ లో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం హాజరై మాట్లాడుతూ ప్రధానంగా ఈరోజు 40 దేశాల పైన రన్ ఫర్ జీసస్ కార్యక్రమం పెద్ద ఎత్తున జరుగుతున్నాయనీ, ప్రభువైన ఏసుక్రీస్తు గుడ్ ఫ్రైడే శుభ శుక్రవారం ఆయన చనిపోయిన దినం. ఈమధ్యకాలంలో పార్లమెంటు సమావేశాల సందర్భంగా ఎస్‌సిలు కన్వర్ట్ క్రిస్టియన్‌గా మారితే వారి రిజర్వేషన్లు తొలగిస్తామని చెప్పి మూడోసారి అధికరంలో వచ్చిన బిజెపి ప్రభుత్వంరాజ్యాంగం లోని హక్కులను తీసి వేయాలని ప్రయత్నం అంటే కన్వర్ట్ అయినాబిసిలకు రిజర్వేషన్స్ తీసివేయకుండా ఎస్‌సిలకే తీసివేయడంలో అంతర్యం ఏమిటని అన్నారు దీన్ని మేం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం ఖండిస్తున్నామని ,ఈ దేశంలో అన్ని మతాలు అన్ని కులాలు ఉన్నటువంటి దేశం ఇలాంటి దేశంలో మతంతో అధికారులకు వచ్చిన బిజెపి ఈ దేశాన్ని హిందూ దేశంగా చేయాలనే కుట్రలో భాగంగానే ఇవాళ రిజర్వేషన్ తీసేస్తూ రాబోయే కాలంలో రాజ్యాంగాన్ని తీసివేయాలని కుట్ర తీవ్రంగా జరుగుతున్నటువంటి నేపథ్యంలో మనందరం కలిసికట్టుగా ఈ చట్టాల్ని వ్యతిరేకించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

# ఆదివాసి ఎరుకల సంఘం అధ్యక్షుడిగా ఉండాటి రమేష్ ఎన్నిక

## ప్రకటించిన జిల్లా అధ్యక్షుడు అంగడి కుమార్



**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం సుల్తానాబాద్ మండల అధ్యక్షునిగా ఉండాటి రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు అంగడి కుమార్ ప్రకటించారు. శనివారం స్థానిక విశ్రాంతి భవనంలో తెలంగాణ ఆదివాసి జిల్లా అధ్యక్షులు అంగడి కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పూర్తిస్థాయి కమిటీని తర్వాత సమావేశంలో ఎన్నుకోవడం జరుగుతుందని జిల్లా అధ్యక్షులు అంగడి కుమార్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకం అయిన తెలంగాణ ఆదివాసి సుల్తానాబాద్ మండల అధ్యక్షులు ఉండాటి రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో సుల్తానాబాద్ మండల అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు జిల్లా అధ్యక్షులు అంగడి కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజులలో తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘాన్ని సుల్తానాబాద్ మండలంలో బలోపేతం చేసి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలోగ్రామ గ్రామాన కమిటీలను ఎన్నిక చేస్తానన్నారు. తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను చేస్తామన్నారు. ఆదివాసి ఎరుకలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని, వారికి విద్య రాజకీయ రంగాలలో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. నూతనంగా మండల అధ్యక్షునిగా ఎన్నికైన ఉండాటి రమేష్ ను జిల్లా అధ్యక్షుడు అంగడి కుమార్ రేవెల్లి ఎల్లయ్య శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం సీనియర్ నాయకులు రేవెల్లి ఎల్లయ్య, ఉండాడి నరేష్, ఉండాడి నవీన్, రేవెల్లి అంజి, గణేష్, లచ్చయ్య, సాయి కనకమ్మ తో పాటు ఎరుకల సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్చరీ క్రీడాకారిణి వరల్డ్ ఛాంపియన్‌కు ఎమ్మెల్యే అభినందన



**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** ఎలిగేడు మండలం, సుల్తానపూర్ గ్రామానికి చెందిన అర్చరీ క్రీడాకారిణి వరల్డ్ ఛాంపియన్ తానిపర్తి చికిత ఇటీవల బ్యాంకాక్ లో జరిగిన ఆసియా కప్ వరల్డ్ ర్యాంకింగ్ టోర్నమెంట్ స్టేజ్1లో ఫైనల్లో మిక్స్ టీమ్ విభాగంలో గోల్డ్ మెడల్, ఉమెన్స్ టీమ్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించిన సందర్భంగా శనివారం రోజున శివపల్లి గ్రామంలోని తన నివాసంలో ఎమ్మెల్యే విజయ రమణారావు స్థానిక నాయకులతో కలిసి చికితను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో సీటు సాధించడం గ్రామానికి గర్వకారణం



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** గుండంపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసించిన 12 మంది విద్యార్థులు గురుకులాల్లో సీటు సాధించడం గుండంపల్లి గ్రామానికి గర్వకారణమని, మల్లాపూర్ ఎస్సై అనిల్ ,గ్రామ సర్పంచ్ దప్పుల పద్మ నరసయ్య అన్నారు. ఒకే పాఠశాలకు చెందిన 12 మంది విద్యార్థులు గురుకులాల్లో సీటు పొందడం అభినందనీయం అని భవిష్యత్తులో బాగా చదివి గ్రామానికి మరింతగా పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జగ్గుల గంగాధర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు అంజయ్య, నాయకులు నరసయ్య గంగారెడ్డి విజయ్ కిరణ్ విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** మండలంలోని ముత్యంపేట గ్రామంలో ఈనెల 10వ తేదీన మల్లాపూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శ్రీ కనక సోమేశ్వర లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రేవెల్లి తిరుపతి అన్నారు. ఈ సందర్భంగా శనివారం ముత్యంపేట గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం కోసం రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు రేవెల్లి తిరుపతి, గ్రామ సర్పంచ్ తేలు నరేష్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పంచాయతీ పాలకవర్గ సభ్యుడు తదితరులున్నారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల నిర్వహణ

## ఎస్‌సి సంక్షేమ శాఖ అధికారి ఎం. రవీందర్

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:**డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 5వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి ఎం. రవీందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలో జయంతి వేడుకలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 5న ఉదయం 10.00 గంటలకు పెద్దపల్లి పట్టణంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు అర్పించి నివాళులు అర్పించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, మేధావులు పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి ఎం. రవీందర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## జిల్లా ఆస్పత్రిలో స్టార్ పెర్ఫార్మర్‌గా కవిత, శైలజ




ప్రజాపక్షం/పెద్దపల్లి : పెద్దపల్లి జిల్లా కలెక్టర్ సూచనల మేరకు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న అన్ని కేటగిరీల సిబ్బందికి ప్రతినెల వారి పనితీరు ఆధారంగా స్టార్ పెర్ఫార్మర్ అవార్డు ఇవ్వడం జరుగుతుందనీ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ కే శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏప్రిల్ నెలకు గాను జి. కవిత, ఫార్మాసిస్ట్, ఎస్. శైలజ,ఆప్టోమెట్రిస్ట్ లకు వారి వారి విభాగంలో ప్రత్యేక ప్రతిభ కనబర్చినందుకు స్టార్ పెర్ఫార్మర్ అవార్డు ఇవ్వడం జరిగిందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి , డా. విజయ్ కుమార్, ఆర్ ఎం ఓ, జమున నర్సింగ్ సూపరింటెండెంట్ , మిగతా సిబ్బంది పాల్గొన్నారు.

## క్వారీలలో అక్రమాలపై విచారణ

ప్రజాపక్షం/పెద్దపల్లిరూరల్:పెద్దపల్లి మండలం బొంపెల్లి గ్రామంలో నిర్వహిస్తున్న బండ క్వారీలలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బండారి సునీల్ గౌడ్ అధికారులను కోరారు. శనివారం కలెక్టర్ కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. పెద్ద ఎత్తున బ్లాస్టింగ్ చేయడం వల్ల చుట్టు పక్కల వారు, రైతులు ఇబ్బందులు పడుతున్నారని సునీల్ వాపోయారు. నిబంధనల ప్రకారం రాయల్టీ చెల్లించకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని, విచారణ జరిపి నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు.

## పేదల సొంతింటి కల సాకారం



ప్రజాపక్షం/పెగడపల్లి : మండలంలోని రాములపల్లె గ్రామ పరిధిలోని రాం నగర్‌లో శనివారం ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇల్లు మంజూరై, నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారు చిలుక సుప్రియనగేష్ దంపతుల నూతన గృహాన్ని గ్రామ సర్పంచ్ అమీరిశెట్టి లక్ష్మీనారాయణ మరియు హౌసింగ్ఎఇజ్యోతి కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పేదలకు సొంతింటి కల సాకారం కావాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను అందిస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరుతుందని తెలిపారు.శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, లబ్ధిదారులు గృహప్రవేశం చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాజు, పంచాయతీ కార్యదర్శి శివప్రసాద్, కాంగ్రెస్ నాయకులు కుమార్, రాజు, పరశురాం, హనుమంతు, లక్ష్మీనారాయణ పురోహితులు చల్ల మధు,మహేందర్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీరాముడు కదలాడిన పుణ్యక్షేత్రం ఇల్లందకుంట

### వైభవంగా శ్రీసీతారామచంద్రస్వాముల పెద్దరథోత్సవం* పాల్గొన్న ప్రణవ్



ప్రజాపక్షం/ఇల్లందకుంట :శ్రీ రాముడు కదలాడిన పుణ్యక్షేత్రం ఇల్లందకుంట అని ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం రోజున ఇల్లందకుంట బ్రహ్మోత్సవాల్లో భాగంగా చంద్ర రథోత్సవంపై స్వామి వారు కొలువుదీరిగా ప్రణవ్ దర్శించుకున్నారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ, అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు పాలకవర్గం, అధికారులు నిర్వహించారని వారికి అభినందనలు తెలిపారు. ఆ శ్రీరాముడి ఆశీస్సులతో హుజూరాబాద్ ప్రాంతం సుభిక్షంగా ఉండాలనీ భగవంతుణ్ణి వేడుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్మన్ సుహాసిని, డైరెక్టర్లు, ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు, డైరెక్టర్లు, ఇల్లందకుంట, జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆలయ ఈఓ సుధాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పాలకవర్గం తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# భాను టైలర్ సందర్శించిన మల్కాజిగిరి ఎంపి



ప్రజాపక్షం/జమ్మికుంట :పట్టణంలో భాను టైలర్‌ను మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ శనివారం సందర్శించారు. టైలర్ యజమాని భాను మాట్లాడుతూ గతంలో తమ స్వచ్ఛంద సంస్థ చేయూత్ ఫౌండేషన్ (ఎన్జిఓ) కుట్టు మిషన్ లను ఈటల రాజేందర్ వితరణ చేయడం వల్లే తాను అభివృద్ధి చెంది పరిసర ప్రాంత మహిళలకు టైలరింగ్ లో శిక్షణ ఇవ్వడం ద్వారా 10 మంది మహిళలు ఉపాధి పొందుతున్నారని గుర్తుచేశారు. అందుకు గాను జీవనోపాధి పొందుతున్న మహిళలు కృతజ్ఞతలు తెలుపుతూ ఎంబ్రాయిడరీ మిషన్ పై దారంతో వేసిన ఈటల పోటో ఫ్రేమ్ ను జ్ఞాపికగా అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేయూత్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు దూడపాక శ్రీనివాస్, సెక్రటరీ భాను, సభ్యులు శిరీష, సంధ్య, ఇందిరా బిజెపి నాయకులు సంపత్ రావు, శ్రీరామ్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ గుణాంక శాఖ సర్వే



ప్రజాపక్షం/జమ్మికుంట :జాతీయ గణాంక శాఖ 2026వ సంవత్సరానికిగాను ప్రజల ఉపాధిస్థితిగతులపై పిరియాడిక్లేబర్ ఫోర్స్ సర్వే నిర్వహిస్తున్న సర్వేల్లో భాగంగా జమ్మికుంట పట్టణంలో గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ శనివారం సర్వే నిర్వహించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పట్టణాలు గ్రామాలను ఎంపిక చేసుకుని ప్రజల ఉపాధి స్థితిగతులపై సర్వేలో భాగంగా మొదట సాధారణవివరాలతో సర్వేచేసిన అనంతరంట్యాబ్ ద్వారా పట్టణంలోనికొన్ని కుటుంబాలను ఎంపిక చేసి మూడు నెలల పాటు నెలకు ఒకసారిపూర్తిసర్వేచేసి ప్రత్యేక ట్యాబ్లో వివరాలునమోదు చేస్తామని గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తొలి విడతలో కుటుంబ యజమాని పేరు సభ్యులు వారి విద్యా అర్హతల గురించి చదువు మానేసిన ఉన్నత చదువులు వృత్తివిద్య కోర్సులు ఉద్యోగం స్వయం ఉపాధి వివరాలు రోజువారి కూలీ అయితే వారంలో ఏ పని చేశారో ఎన్ని గంటలు పని చేశారో ఎంత వేతనం పొందారో వివరాలతో పాటు మహిళలు స్వయం ఉపాధి పొందే వాళ్ళు అయితే వారి ఆదాయ వివరాలను కూడా నమోదు చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి.రాజిరెడ్డి, ఎంపీ ఎస్ఓ రమేష్, వార్డ్ ఆఫీసర్స్ కుమారస్వామి, మున్సిపల్ మెప్మా సెక్షన్ సిబ్బంది ఆర్పీలు శ్రీదేవి సరిత, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్యాంపు కార్యాలయంపై దాడి దుర్మార్గం

ప్రజాపక్షం/గొల్లపల్లి : ప్రధాన ప్రతిపక్ష నాయకుడు ,తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి,గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు చేసిన పిరికిపంద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బి ఆర్ ఎస్ వి మండల అధ్యక్షుడు అవారి చందు పేర్కొన్నారు . గజ్వేల్ ఘటనపై వారు మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో లేవు అనడానికి ఈ ఘటన నిదర్శనమని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడైన కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి చేయడం అంటే తెలంగాణ ప్రజల గౌరవంపై దాడి చేసినట్టేనని మండిపడ్డారు.తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను ప్రజలు ఎప్పటికీ సహించరని హెచ్చరించారు.ప్రజాస్వామ్యంలో ప్రధాన ప్రతిపక్ష నేత క్యాంపు కార్యాలయంపైనే దాడులు జరుగుతుంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నట్లా ...? లేనట్లా ...?అని ఆయన ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. అధికార అహంకారంతో కాంగ్రెస్ నాయకులు హద్దులు దాటుతున్నారని మండిపడ్డారు.మొన్నటికి మొన్న క్యాతనపల్లి లో మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్ మీద దాడి చేయడం.ఈరోజు ఏకంగా రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం మీద దాడి చేయడం సిగ్గు చేటన్నారు.దాడులకు పాల్పడుతున్న మూకలను పోలీసులు ఎందుకు అడ్డుకోవడం లేదని వారు ప్రశ్నించారు.కాంగ్రెస్ నాయకుల చిల్లర దాడులకు బిఆర్ఎస్ ఏమాత్రం భయపడదు అన్నారు .ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులను భయపెట్టేందుకు ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని అన్నారు.తెలంగాణ ప్రజలు త్వరలోనే ఇలాంటి వాటికి తగిన బుద్ధి చెపుతారని అన్నారు.క్యాంపు కార్యాలయంలో దాడి చేసిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## హనుమాన్ దేవాలయంలో ఈటల రాజేందర్ ప్రత్యేక పూజలు



ప్రజాపక్షం/జమ్మికుంట:కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని, కొత్తపల్లి హనుమాన్ దేవాలయంలో శనివారం మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీ ఈటల రాజేందర్ కు హనుమాన్ దేవాలయం అర్చకులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ స్థానిక బిజెపి నాయకులు ఎర్రబెల్లి సంపత్ రావు, ఎర్రం రాజు, సురేందర్, రాజు, మాడ గౌతమ్ రెడ్డి, జీడి మల్లేష్, తిరుపతి రెడ్డి, కొమ్ము అశోక్, పరశురాం, అహ్మద్ పాషా, ఊడుగుల మహేందర్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజాపక్షం /పెగడపల్లి : మండలంలోని అయితుపల్లి మరియు వెంగలాయిపేట గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం చిన్నారులకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పిల్లల శారీరక, మానసిక అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని కోడిగుడ్లు మరియు బాలామృతాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన అయితుపల్లి సర్పంచ్ మ్యాకల అంజమ్మ మల్లయ్య, వెంగలాయిపేట సర్పంచ్ మొకినపెల్లి గోపాల్, మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్నారుల్లో పోషకాహార లోపం లేకుండా చూడటమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచులు గోలి సంజీవరెడ్డి, కుంచె రాజేందర్, అంగన్‌వాడీ టీచర్లు అంజమ్మ, సిబ్బంది, చిన్నారులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు పౌష్టికాహార ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.

## యువ క్రీడాకారులకు క్రికెట్ బ్యాట్ల పంపిణీ

ప్రజాపక్షం /పెగడపల్లి : మండలంలోని బత్కపల్లి గ్రామంలో యువ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గ్రామ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు ఎలగొండ వెంకటరమణ తన సొంత ఖర్చులతో క్రికెట్ బ్యాట్లను అందజేశారు. శనివారం గ్రామ సర్పంచ్ ముంజ మహేశ్వరి మధుకర్ గౌడ్ చేతుల మీదుగా క్రీడాకారులకు ఈ క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మహేశ్వరి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని కోరారు. క్రీడా స్ఫూర్తితో వివిధ పోటీల్లో పాల్గొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే, పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు వెంకటరమణ తన సొంత నిధులతో యువకులకు బ్యాట్లు అందించి ప్రోత్సహించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువ క్రీడాకారులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## క్రీడాకారుడి కుటుంబానికి పరామర్శ



ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని చందోలి గ్రామానికి చెందిన ,సీనియర్ క్రీడాకారుడు వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తాజుద్దీన్ తల్లి గత కొద్ది రోజుల క్రితం మృతిచెందారు.విషయం తెలుసుకున్న తోటి క్రీడాకారులు శనివారం వారి నివాసానికి వెళ్లి క్రీడాకారున్ని వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన పెద్దపెల్లి జిల్లా సెక్రెటరీ కన్న రమేష్, జగిత్యాల జిల్లా సెక్రెటరీ గురిజాల బుచ్చిరెడ్డి ,మండల అధ్యక్షుడు మండల జగన్, పెగడపల్లి మండల నికిచెందిన సీనియర్ క్రీడాకారుడు తిరుపతి, ధర్మారం మండలం కమ్మరి ఖాన్ పేట్ గ్రామానికి చెందిన శీను , మండల కేంద్రానికి చెందిన మహేందర్, శ్రావణ్ క్రీడాకారులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తోటి క్రీడాకారునికి ధైర్యం చెప్పారు.

## నూతన ట్రాన్స్‌ఫార్మర్, కరెంట్ పోల్ ఏర్పాటు

ప్రజాపక్షం/కోరుట్ల : కోరుట్ల పట్టణంలోని 19వ వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న లో వోల్టేజీ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. వార్డులో గత కొంతకాలంగా విద్యుత్ సరఫరా సరిగ్గా లేక, లో వోల్టేజ్ కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్ మహ్మద్ మోసిన్ వెంటనే స్పందించారు.ఈ సమస్యను శాశ్వతంగా అరికట్టాలని నిర్ణయించుకున్న ఆయన,విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో నిరంతరం సంప్రదింపులు జరిపి వార్డుకు నూతన ట్రాన్స్‌ఫార్మర్, కరెంట్ పోల్ మంజూరు చేయించారు. వార్డు ప్రజలు కౌన్సిలర్ మహ్మద్ మోసిన్ అభినందించారు.

## హెచ్‌పివి ఇంజక్షన్ అవగాహన

ప్రజాపక్షం/సారంగాపూర్:జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం హెచ్‌పివి( హ్యూమన్ పాపిలోమా వైరస్) ఇంజక్షన్‌ను 14 సంవత్సరాల బాలికలకు ఇవ్వడం జరిగింది. సారంగాపూర్ గ్రామ సర్పంచ్ చేకూట అరుణ శేఖర్ సమక్షంలో ఇట్టి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ రాధ మాట్లాడుతూ ఈ వ్యాక్సిన్ గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఉపయోగపడుతుందని, దీని వల్ల ఎటువంటి ఇబ్బందులు లేవని మన మండలంలోని 14 సంవత్సరాల బాలి కలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు. సిహెచ్‌ఓ కొద్దూస్, వైద్య సిబ్బంది, 14స వత్సరాలు నిండిన బాలికలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ కార్యదర్శికి సన్మానం

ప్రజాపక్షం/సారంగాపూర్:ఇటీవల డిప్యుటేషన్‌పై వెళ్లిన ఆర్పపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి జనార్ధన్ రెడ్డికి గ్రామ పంచాయతీ తరుపున శనివారం రోజున శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సొల్లు సురేందర్, వార్డు సభ్యులు గ్రామ స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డు ఏర్పాట్లు వ్యతిరేకిస్తున్నాము

### కేంద్ర మంత్రి బండి సంజయ్ డంపింగ్ యార్డు ప్రతిపాదిత స్థలం పరిశీలన



ప్రజాపక్షం / హుజురాబాద్ :కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌లోని సిర్సపల్లి, రంగాపూర్ సమీపంలోని డంపింగ్ యార్డు ప్రతిపాదిత స్థలాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ హుజురాబాద్‌లో డంపింగ్ యార్డు ఏర్పాటును వ్యతిరేకిస్తున్నామని అన్నారు. జనావాసాల మధ్యలో డంపింగ్ యార్డును ఏర్పాటు చేయడం సరికాదని, ప్రజలతో పాటు వన్యప్రాణులకు హానీ కలిగించే నిర్ణయమని అన్నారు. గత పాలకులు ప్రతిపాదిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం డంపింగ్ యార్డును ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. తక్షణమే హుజురాబాద్‌లో డంపింగ్ యార్డు ఏర్పాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని అన్నారు. లేని పక్షంలో హుజురాబాద్ ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున బిజెపి ఉద్యమిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజుగా చేయడమే మంత్రి శ్రీధర్ బాబు లక్ష్యం

### మాజీ జెడ్‌పిటిసి జగన్ మోహన్ రావు



ప్రజాపక్షం/ముత్తారం : తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేస్తున్న కృషిని నిరంతరం పర్యవేక్షిస్తూ..రైతుల పంట పొలాలు సాగునీరు లేక పంటలు ఎండిపోకుండా ఉండేందుకు గతంలోనే శుక్రవారంపల్లి 2 టిఎంసి రిజర్వాయర్ ఏర్పాటుచేసి రైతులకు సాగునీరు అందించి రైతుల పంట పొలాలను ఆదుకున్న మహా గొప్ప నాయకుడు మంత్రి శ్రీధర్ బాబు అని మాజీ జెడ్పిటిసి జగన్ మోహన్ రావు అన్నారు. శనివారం ముత్తారం మండలం కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూమంత్రి శ్రీధర్ బాబు తన మంథని నియోజకవర్గ అభివృద్ధిలోనే రైతులను రాజుగా చేయడమే శ్రీధర్ బాబు లక్ష్యమని జగన్ మోహన్ రావు అన్నారు. మాజీ జెడ్పిటిసి జగన్ మోహన్ రావు వెంటా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు నూనేటి కృష్ణ, చారి, చంద్ర మొగిలి, గాదం శ్రీనివాస్, కుక్కల చందు తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన



ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామపంచాయతీ పరిధి రెండో వార్డు కి చెందిన గోలి సమ్మక్క కి మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శనివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పేదల సొంతింటి కల నెరవేరుతుందన్నారు. లబ్ధిదారులు వేగంగా ఇండ్లు నిర్మించుకోవాలన్నారు. నిర్మాణ సామగ్రి విషయంలో ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చూసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, వార్డు సభ్యుడు కొలిపాక లక్ష్మి చంద్రయ్య, రత్న ర రత్న రవీందర్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి చంద్రమౌళి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌరిశెట్టి సత్యనారాయణ, ఎండి రహీముద్దీన్, కొలిపాక సన్నీ, రాజు రావు, రత్న కొమురయ్య, నాగుల మల్యాల శ్రీనివాస్, వెంకన్న, కొలిపాక సమ్మయ్య, నాగుల రమేష్ తో పాటు తదితరులున్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి ముందస్తు వేడుకలు



ప్రజాపక్షం /ముస్తాబాద్ : ముస్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ముందస్తు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయ నిమ్మ రాజిరెడ్డి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశపు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ యోధుడు,మాజీ ఉప ప్రధాన మంత్రి బాబూజీగా ప్రసిద్ధి చెందిన బాబు జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడుతూ, నలభై ఏళ్లకు పైగా పార్లమెంటులో వివిధ కీలక మంత్రి పదవులను నిర్వహించారని ప్రధానోపాధ్యాయులు నిమ్మ రాజిరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలోభాగంగా విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బావిలో పడి మహిళకు తీవ్రగాయాలు 108లో ఆస్పత్రికి తరలింపు

ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఇప్పలపల్లి(రామకృష్ణాపూర్) గ్రామానికి చెందిన తూండ్ల సుమతి (48) ప్రమాదవశాత్తు బావిలో పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. శనివారం తెల్లవారుజామున రోజు వారి కూలికి పనికి సిద్ధమయ్యే క్రమంలో వాకిలి శుద్ధి చేస్తుండగా కాలు అదుపుతప్పి ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న బావిలో పడింది. ఒక్కసారిగా కేకలు వేయడంతో కుటుంబ సభ్యులు, చుట్టుపక్కల వారు వచ్చి మహిళ ను బావి నుండి సురక్షితంగా బయట తీసి 108 కు సమాచారం అందించారు. హుటాహుటిన 108 అంబులెన్స్ సిబ్బంది. సంఘటన స్థలానికి చేరుకొని బాధిత మహిళను ప్రథమ చికిత్స అందిస్తూ హిట్ థెరపీ ద్వారా బాధితులను మంథని లోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి తరలించారు. సకాలంలో స్పందించిన 108 అంబులెన్స్ సిబ్బంది అయినా ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నిమ్మతి శ్రీనివాస్, పైలెట్ హబీబ్ లకు కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వైద్య శిబిరాన్ని విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు

ప్రజాపక్షం/ముత్తారం : ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండు రోజులుగా ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక కాంగ్రెస్ పార్టీ కుటుంబ బంధువులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ శ్రీ దుదిల్ల శ్రీపాదరావు 27వ వర్ధంతి సందర్భంగా పుష్పగిరి ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని అంతేకాకుండా ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు తన తండ్రి స్వర్గీయ శ్రీ శ్రీపాదరావు జ్ఞాపకార్థంగానే మంథని నియోజకవర్గ ప్రజల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళుతూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు.ముత్తారం మండల కేంద్రంలో చేపట్టిన ఈ వైద్య శిబిరం విజయవంతం కావడంలో కాంగ్రెస్ కుటుంబ సభ్యుల కృషి వెలకట్టలేనిది. మీ అందరి సహకారానికి ధన్యవాదాలు అంటూ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పుష్పగిరి కంటి ఆసుపత్రి ప్రతి ఒక్క వైద్యుడికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మల్ల రాజిరెడ్డి కలిసిన మాజీ ఎంపిపి

ప్రజాపక్షం/ముత్తారం : మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, పొలిట్ బ్యూరో సభ్యుడు మల్ల రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్ ని శనివారం మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమరయ్య గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు.సిపిఐ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు పొలిట్ బ్యూరో సభ్యుడు మల్ల రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్ మంథనికి రాగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ సన్మానించారు.ఈ సందర్భంగా రాజిరెడ్డి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

### వైద్య శిబిరానికి భారీగా తరలివచ్చిన ప్రజలు



ప్రజాపక్షం/ముత్తారం : స్వర్గీయ శ్రీ దుదిల్ల శ్రీపాదరావు 27వ వర్ధంతి సందర్భంగా పుష్పగిరి కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండవ రోజు శనివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ముత్తారం మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాలలోని సుమారుగా 4000 పైగా ఈ కంటి వైద్య శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు పొందారు.పుష్పగిరి కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ శిబిరానికి ముత్తారం మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో వందలాది మంది ప్రజలు తరలి వచ్చారు. అనుభవజ్ఞులైన నేత్ర వైద్య నిపుణులు రోగులకు అత్యాధునిక పరికరాలతో కంటి పరీక్షలు నిర్వహించారు.పరీక్షలు చేయించుకున్న వారిలో అవసరమైన వారికి ఉచితంగా మందులు, కంటి అద్దాలను ఈనెల 13న పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.శుక్లాల వ్యాధితో బాధపడుతున్న పలువురు రోగులను గుర్తించి, వారికి తదుపరి ఉచిత ఆపరేషన్ల కోసం ఆసుపత్రికి సిఫార్సు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు మెరుగైన నేత్ర వైద్యం అందించాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కంటి చూపు సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల సలహాలు పాటించాలని వారు సూచించారు.తమ గ్రామం వద్దకే వచ్చి ఉచితంగా సేవలు అందించడంపై మంత్రి శ్రీధర్ బాబుకి, శీను బాబుకి, కాంగ్రెస్ పార్టీ నాయకులందరికీ మండల ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, కాంగ్రెస్ మండల అధ్య క్షుడు దొడ్డ బాలాజీ, మాజీ జెడ్పీటీసీ నాగినేని జగ న్ మోహన్ రావు, కార్యక్రమం ఇన్చార్జి మహేందర్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బియ్యని శివకుమార్, సర్పంచులు బొంతల అన్నపూర్ణ ఉపేందర్, ప్రభాకర్,ఇండ్ల కృష్ణవేణి సదానందం, గడ్డం రాజేశం, చొప్పరి సంపత్,కాంగ్రెస్ నాయకులు బోల్నేని బుచ్చిరావు, సుదాడి సంపత్ రావు, బక్కతట్ల వినీత్ యాదవ్,నూనేటి కృ ష్ణ, కేవీ చారి,తాటిపాముల శంకర్,కొల విజయ్ గౌడ్,అనుము ప్రశాంత్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

### బాధితుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలలి



**ప్రజాపక్షం/ నేరడిగొండః** నేరడిగొండ మండలంలోని బుగ్గారం గ్రామానికి చెందిన రైతు జాదవ్ గంగాధర్ అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. శనివారం బాధిత కుటుంబ సభ్యులను రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగేసు బొర్రన్న పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత సీజన్‌లో ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, పెట్టుబడి పెరిగి సరైన దిగుబడి రాకపోవడంతో గంగాధర్ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయాడని తెలిపారు. పంట రుణాల మాఫీ కాకపోవడం, అప్పుల భారం పెరగడంతో మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు వివరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జీవో నెంబర్ 194 ప్రకారం బాధిత రైతు కుటుంబానికి ఆరు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించి అండగా నిలవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిషన్ మిత్ర కోఆర్డినేటర్ షారుక్, నాయకులు ధనరాజ్, పృథ్వీ, రామ్ తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

### పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/ తలమడుగుః** తలమడుగు మండలంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ ఉచిత టీకాల పంపిణీ కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది. శనివారం మండలంలోని ఝరి గ్రామంలో పశు వైద్యాధికారి లావణ్య ఆధ్వర్యంలో పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వాతావరణ మార్పుల నేపథ్యంలో పశువులకు వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. పశు పోషకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించి వాటిని ఆరోగ్యంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు. టీకాలు వేయించడం ద్వారా పశువులలో రోగనిరోధక శక్తి పెరిగి వ్యాధుల బారి నుండి రక్షణ లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మెస్రం రూప కాశీరం, పశు వైద్య సిబ్బంది సౌమ్య, విజయ్, గంగన్న, జంగు, ఆశన్న పాల్గొన్నారు.



# గజదొంగ మొయిజ్‌పై పీడీ యాక్ట్ నమోదు



**ప్రజాపక్షం/ఆదిలాబాద్ అర్బన్ః** ఆదిలాబాద్ పట్టణంలో వరుస దొంగతనాలకు పాల్పడుతూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్న గజదొంగ మొయిజ్‌పై పోలీసులు శనివారం పీడీ యాక్ట్ నమోదు చేశారు. ఆదిలాబాద్ టూటౌన్ ఎస్సై కె. నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. నిందితుడు గత 15 ఏళ్లుగా వివిధ ప్రాంతాల్లో సుమారు 70 దొంగతనం కేసుల్లో ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. గతంలో 2019లో కూడా ఇతనిపై పీడీ యాక్ట్ నమోదు కాగా, ఏడాది పాటు జైలు శిక్ష అనుభవించి విడుదలయ్యాడు. జైలు నుండి వచ్చిన తర్వాత కూడా ప్రవర్తనలో మార్పు రాకుండా మళ్లీ దొంగతనాలకు పాల్పడుతుండటంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సిఫార్సు మేరకు జిల్లా కలెక్టర్ నిందితుడిపై మళ్లీ పీడీ యాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు. పీడీ యాక్ట్ నమోదైన మొయిజ్‌ను చర్లపల్లి జైలుకు తరలించారు. నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, చట్టం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎవరినీ ఉపేక్షించబోమని ఎస్సై హెచ్చరించారు. అపరిచిత వ్యక్తుల కదలికలపై ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

# ట్యాంక్ బండ్‌పై పూలే దంపతుల విగ్రహాల ఏర్పాటు హర్షణీయం



**ప్రజాపక్షం/మావలః** హైదరాబాద్ ట్యాంక్ బండ్ పరిసరాల్లో మహాత్మజ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలను ప్రతిష్ఠిస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పెట్యులే కృతజ్ఞతలు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పూలే దంపతుల విగ్రహాల ఏర్పాటు కోసం తాము సుదీర్ఘకాలంగా పోరాడుతున్నామని గుర్తు చేశారు. గత ఏడాది ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు అందజేసిన వినతి పత్రంపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి రూ.4కోట్ల నిధులతో పూలే స్మృతి వనాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమని పేర్కొన్నారు. ఏప్రిల్ 11న జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ విగ్రహాలను ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలీ మహా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాంబన్న షిండే, మాలీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ అంబేకర్, బాస్కర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి కుటుంబానికి సీఎంఆర్‌ఎఫ్ అందేలా కృషి



**ప్రజాపక్షం/ ఆదిలాబాద్ అర్బన్ః** అర్హులైన ప్రతి కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి అందేలా తన వంతు కృషి చేస్తానని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందిన 67 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆదిలాబాద్ ప్రజలు వైద్యం కోసం పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్రలోని యవత్మాల్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానిక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోనే మెరుగైన సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. రిమ్స్ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరలోనే భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. అసెంబ్లీ వేదికగా హెల్త్ కార్డులు, ఆరోగ్యశ్రీ పెండింగ్ బిల్లుల చెల్లింపుల అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్టు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రవి, బీజేపీ నాయకులు ఆకుల ప్రవీణ్, ధోని జ్యోతి, మయూర్ చంద్ర, ఆకుల రేణుక, గంట జీవన్, రాకేష్, మనోజ్, సతీష్ యాదవ్, రాము, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# డిహెచ్‌పిఎస్ రాష్ట్ర మహాసభల పోస్టర్ల విడుదల

**ప్రజాపక్షం / మంచిర్యాల :** వరంగల్ నగరంలో ఏప్రిల్ 17, 18 తేదీలలో నిర్వహించనున్న దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్‌పిఎస్) రాష్ట్ర రెండో మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో మహాసభల పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా డిహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు మామిడి గోపి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దళితబంధు స్థానంలో అంబేద్కర్ అభయ హస్తం పేరుతో 12 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పి దళితులను దగా చేసిందని విమర్శించారు. జిల్లా కార్యదర్శి దేవి పోచన్న మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తోందని మండిపడ్డారు. దేశంలో దళితులపై దాడులు పెరిగాయని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ద్వారా సామాజిక న్యాయాన్ని తుంగలో తొక్కుతున్నారని ధ్వజమెత్తారు. తక్షణమే కుల గణన చేపట్టి జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయించాలని, ప్రైవేట్ రంగంలోనూ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. వరంగల్ మహాసభల్లో దళితుల అభివృద్ధి, దాడులు, అసమానతలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బడికల మదనయ్య, జిల్లా సమితి సభ్యులు పొనగంటి యోసేపు, గజ్జల తిరుపతి, మధు పాల్గొన్నారు.

# కిరిడిలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**ప్రజాపక్షం / వాంకిడి :** వాంకిడి మండలంలోని ఖిరిడి గ్రామపంచాయతీలో పశువైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సెడ్మాకి అమృత అబారావు, ఉపసర్పంచ్ కోట్రంగే సాగర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పశువుల ఆరోగ్య పరిరక్షణలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు కీలక పాత్ర పోషిస్తాయని, రైతులు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని సర్పంచ్ సూచించారు. పశువులు ఆరోగ్యంగా ఉంటేనే రైతులకు ఆర్థికంగా లాభం ఉంటుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. మండల పశువైద్య సిబ్బంది పశువులకు టీకాలు వేస్తూ.. వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. ఈ టీకాల వల్ల పశువుల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది గణపతి, రాజు, దుర్గం నరేష్, మాడవి వినోద్, మెస్రం లాలాజీ, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా కర్ర విద్యుత్ స్తంభం

### సిమెంట్ స్తంభం ఏర్పాటు చేయాలని డిమాండ్



**ప్రజాపక్షం/ తలమడుగుః** తలమడుగు మండలం బరంపూర్ గ్రామం నుండి కొండపై గల ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయానకి వెళ్లే మార్గంలో విద్యుత్ స్తంభం భక్తులను భయాందోళనకు గురిచేస్తోంది. రోడ్డు పక్కనే పాతబడిన కర్ర స్తంభాన్ని ఏర్పాటు చేసి దానిపై నుండి త్రీ ఫేస్ విద్యుత్ వైర్లను సరఫరా చేస్తున్నారు. ఈ మార్గంలో నిత్యం వేలాది మంది భక్తులు స్వామివారి దర్శనం కోసం రాకపోకలు సాగిస్తుంటారు. అంతేకాకుండా, సకినాపూర్ గ్రామ ప్రజలు తమ నిత్యావసరాల కోసం నిత్యం ఇదే దారిలో బరంపూర్ గ్రామానికి వస్తుంటారు. ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాలు, వీస్తున్న ఈదురు గాలులకు ఈ కర్ర స్తంభం ఎప్పుడు విరిగి పడుతుందోనని స్థానికులు వణికిపోతున్నారు. ఏదైనా ప్రమాదం జరగక ముందే విద్యుత్ శాఖ అధికురులు స్పందించి, పాతబడిన కర్ర స్తంభం స్థానంలో కొత్త సిమెంట్ స్తంభాన్ని ఏర్పాటు చేయాలని ప్రజలు, భక్తులు కోరుతున్నారు.

# మెగా జాబ్ డ్రైవ్ విజయవంతం




**ప్రజాపక్షం/ఆదిలాబాద్ రూరల్ః** ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ గిరిజన డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన మెగా జాబ్ డ్రైవ్ విజయవంతమైంది. గిరిజన విద్యార్థులు తమ ప్రతిభను చాటుకుని ఉద్యోగ అవకాశాలు పొందేందుకు ఈ వేదిక చక్కని అవకాశాన్ని కల్పించింది. మ్యాజిక్ బస్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ నియామక ప్రక్రియలో క్యాలిబర్, 24/7, పేటీఎం, ఎంపవర్‌మెంట్ వంటి ప్రముఖ కంపెనీలు పాల్గొని వివిధ రంగాల్లోని ఉద్యోగాలపై ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ జాబ్ డ్రైవ్‌లో ఆదిలాబాద్, ఉట్నూర్ గిరిజన కళాశాలలకు చెందిన సుమారు 200 మంది పట్టభద్రులు, చివరి సంవత్సరం విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇంటర్వ్యూల ఫలితాలను వారం రోజుల్లోపు విడుదల చేస్తామని నిర్వాహకులు తెలిపారు. గిరిజన విద్యార్థులకు ఉన్నత విద్యతోపాటు ఉపాధి కల్పించడమే లక్ష్యమని కళాశాల వర్గాలు పేర్కొన్నాయి. ఈ కార్యక్రమ నిర్వహణలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శివకృష్ణ, అధ్యాపకులు, ప్లేస్‌మెంట్ కోఆర్డినేటర్లు జి. లక్ష్మణ్, బి.రాజేష్ ముఖ్య పాత్ర పోషించారు. నియామక ప్రక్రియకు సహకరించిన సంస్థలకు కళాశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బుద్ధ జయంతికి ప్రభుత్వ సెలవు ప్రకటించాలి

**ప్రజాపక్షం/ఆదిలాబాద్ రూరల్ః** వైశాఖ పౌర్ణమి(బుద్ధ జయంతి) సందర్భంగా రాష్ట ప్రభుత్వం ప్రభుత్వ సెలవు ప్రకటించాలని శనివారం కపిలవస్తు బుద్ధ విహార్ డెవలప్‌మెంట్ సోసైటీ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ అర్బన్ తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా శాంతిని చాటిచెప్పిన గౌతమ బుద్ధుని జన్మదినాన్ని పురస్కరించుకుని బౌద్ధ ఉపాసకులు జరుపుకునే బుద్ధ జయంతికి ప్రభుత్వం అధికారికంగా సెలవు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కపిలవస్తు బుద్ధ విహార్ డెవలప్‌మెంట్ సోసైటీ అధ్యక్షులు దయానంద్ కాంబ్లే, రాహుల్ జందాడేతో పాటు విఠల్ బుక్టే, కాంతారావు వాగ్మరే, దయానంద్ పోట్‌ఫోడే, రాందాస్ బాలేరావ్, విశ్వనాథ్ కుంబ్లే, సిద్దార్థ్ బాలయ్యరావు, సతీష్ మునేశ్వర్, అనిల్ వావల్కర్, కిరణ్ కాంబ్లే పాల్గొన్నారు.



# పల్లెల్లో మత్తు పంజా.. ఊరూరా బెల్ట్ షాపులు

**ప్రజాపక్షం / రెబ్బెన :** ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలో మద్యం విక్రయాలు హద్దుమీరుతున్నాయి. మండలంలోని ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా వెలిశాయి. ఒక్కో గ్రామంలో సుమారు ఏడెనిమిది బెల్ట్ షాపులు నడుస్తున్నాయంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. మద్యం షాపుల్లో దొరకాల్సిన సీసాలు ఇప్పుడు పల్లెల్లోని కిరాణా దుకాణాలు, సందుగొందుల్లో విచ్చలవిడిగా లభిస్తున్నాయి. రాత్రి పగలు తేడా లేకుండా మద్యం అందుబాటులో ఉండటంతో యువత, విద్యార్థులు చిన్న వయసులోనే వ్యసనాలకు బానిసలవుతున్నారు. కూలి పనులు చేసుకునే పేదల జీవితాలు ఈ మత్తులో చిక్కుకుని ఛిన్నాభిన్నమవుతున్నాయి.

### వాహనాల్లో మద్యం 'డోర్ డెలివరీ'

మద్యం దుకాణాల యజమానులు లాభార్జనే ధ్యేయంగా గ్రామాల్లోని బెల్ట్ షాపులకు ప్రత్యేక వాహనాల ద్వారా మద్యాన్ని సరఫరా చేస్తున్నారు. నేరుగా గ్రామాలకు చేరుస్తున్న ఈ 'డోర్ డెలివరీ' దందాతో బెల్ట్ షాపుల నిర్వాహకులు ఎంఆర్పి ధర కంటే అధిక రేట్లకు విక్రయిస్తూ సామాన్యులను దోచుకుంటున్నారు. నిబంధనల ప్రకారం గ్రామాల్లో మద్యం విక్రయాలు నిషేధమైనప్పటికీ, యజమానుల అండదండలతో ఈ అక్రమ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది.

### మైనర్లకూ విక్రయాలు.. తల్లి-దండ్రుల ఆవేదన

మండలంలోని వైన్ షాపులు చట్టాలను బేఖాతరు చేస్తూ మైనర్లకు సైతం మద్యం విక్రయిస్తుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. బంగారు భవిష్యత్తు ఉన్న విద్యార్థులు మత్తులో జోగుతుంటే, తమ పిల్లల జీవితాలు నాశనమవుతున్నాయని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. చదువుకోవాల్సిన వయసులో పిల్లల చేతికి మద్యం సీసాలు అందుతున్నా దుకాణదారులు కనీస మానవత్వం లేకుండా వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు.

### నిద్రమత్తులో ఎక్సైజ్ శాఖ

మండలంలో ఇంత జరుగుతున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం పట్టనట్లు వ్యవహరించడం వెనుక ఉన్న




మర్మమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చిన్న పిల్లలకు మద్యం అమ్ముతున్న దృశ్యాలను వీడియో తీసి అధికారులకు పంపినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బెల్ట్ షాపులను అరికట్టాలని, మైనర్లకు మద్యం అమ్ముతున్న దుకాణాల లైసెన్సులను రద్దు చేయాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## జన్నారంలో ఘనంగా రన్ ఫర్ జీసస్

**ప్రజాపక్షం / జన్నారం :** జన్నారం మండల కేంద్రంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఇంచార్జి పాస్టర్ శాలేము రాజు ఆధ్వర్యంలో 'యేసు కొరకు పరుగు' అనే నినాదంతో ఈ ర్యాలీ జరిగింది. మన ప్రభువైన యేసుక్రీస్తు పునరుత్థాన సందేశాన్ని ప్రజలకు తెలియజేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వాసంలో ఐక్యత, ప్రేమ, శాంతి సందేశాలను చాటిచెప్పాలని పిలుపునిచ్చారు. మండలంలోని క్రైస్తవులందరూ ఏకమై ఈ పరుగులో ఉత్సాహంగా పాల్గొన్నారు. పాస్టర్లు అభిషేక్ అయ్యా, ధమ్మా శామ్యూల్ అయ్యా, క్రైస్తవ యువజన నాయకులు మంద రాజేష్, పస్నేట్ పాల్, కొప్పుల రాము, ముగాల అజాయ్ కుమార్, తుడుం ప్రభాకర్, పెద్ద సంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు.

## కాగజ్ నగర్‌లో అంబలి పంపిణీ ప్రారంభం

**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** దూర ప్రాంతాల నుండి వచ్చే గ్రామీణ ప్రజలు, ప్రయాణికులు, కూలీలకు ఎండ తీవ్రత నుండి ఉపశమనం కలిగించేందుకు అంబలి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తెలిపారు. శనివారం కాగజ్ నగర్ పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న కోనేరు నిత్య అన్నదాన సత్రం వద్ద ఈ పంపిణీని ఆయన ప్రారంభించారు. గత 20 ఏళ్లుగా నిరంతరంగా కొనసాగుతున్న ఈ సేవను ఈ ఏడాది కూడా రెండు నెలల పాటు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కోనప్ప మాట్లాడుతూ ప్రతిరోజూ సుమారు 6000 లీటర్ల అంబలిని ప్రజలకు అందించనున్నట్లు వెల్లడించారు. వేసవి తాపం నుండి ప్రజలను కాపాడేందుకు తాగునీరు, అంబలి సౌకర్యం కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి ఛైర్మన్ కోనేరు కృష్ణరావు, కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ కోనేరు వంశీ, యువ నాయకులు కోనేరు ఫణి, సీనియర్ నాయకులు కొంగ సత్యనారాయణ, మున్సిపల్ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ రద్దీ నివారణే లక్ష్యంగా రహదారి విస్తరణ

### మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి

**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** కాగజ్ నగర్ పట్టణంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించి ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా ప్రధాన రహదారి విస్తరణ పనులను ప్రారంభించినట్లు మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి తెలిపారు. శనివారం పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు మొదలయ్యాయి. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పెరుగుతున్న వాహనాల రద్దీ దృష్ట్యా పట్టణ అభివృద్ధిలో భాగంగా రహదారుల వెడల్పు ప్రక్రియను చేపట్టినట్లు వెల్లడించారు. ముందుగా మున్సిపల్ కార్యాలయ సమీపంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న ఆక్రమణలను మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో తొలగించారు. రహదారి విస్తరణకు అడ్డుగా ఉన్న షెడ్లు, తాత్కాలిక నిర్మా



ణాలు, దుకాణాల ముందు భాగాలను తొలగించి స్థలాన్ని ఖాళీ చేశారు. రహదారులు విస్తరించడం వల్ల రాకపోకల ఇబ్బందులు తొలగడమే కాకుండా అత్యవసర సేవలకు వెళ్లే వాహనాలకు సౌలభ్యం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రజలు పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## లక్షెట్టిపేటలో ఘనంగా 'రన్ ఫర్ జీసస్'

**ప్రజాపక్షం / లక్షెట్టిపేట :** యేసుక్రీస్తు మానవాళి పాపాల నిమిత్తం మరణాన్ని జయించి లేచారని చాటిచెబుతూ లక్షెట్టిపేటలో శనివారం 'రన్ ఫర్ జీసస్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సిఎస్ఐ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీని బేతేల్ ప్రార్థన మందిరం వద్ద పాస్టర్ డి. రత్నయ్య జెండా ఊపి ప్రారంభించారు. లోకానికి శాంతిమార్గాన్ని చూపిన క్రీస్తు పునరుత్థాన సందేశాన్ని ఈ సందర్భంగా భక్తులు కొనియాడారు. ఈ ర్యాలీ ఉత్కూర్ చౌరస్తా, బిట్ బజార్, పాత బస్టాండ్ మీదుగా సిఎస్ఐ చర్చి వరకు కొనసాగింది. అనంతరం పాస్టర్ రెవరెండ్ డేవిడ్ పాల్ ప్రార్థన, ఆశీర్వచనంతో కార్యక్రమం ముగిసింది. పరుగులో పాల్గొన్న వారందరికీ తరాల విజయ్ బృందం ఆధ్వర్యంలో




అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు రవి జోసెఫ్, భాస్కర్, శాంసన్, కమలాకర్, శ్రీధర్, వివిధ చర్చి కమిటీ పెద్దలు, క్రైస్తవులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## బుద్ధ పూర్ణిమ రోజున సెలవు ప్రకటించాలి

**ప్రజాపక్షం / వాంకిడి :** తథాగత బుద్ధ భగవాన్ జయంతి (వైశాఖ బుద్ధ పూర్ణిమ) సందర్భంగా ప్రభుత్వం అధికారిక సెలవు ప్రకటించాలని భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం వాంకిడి మండల తహసీల్దార్ కార్యాలయంలో సంఘాల ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు. బౌద్ధ పూజారులకు గౌరవ వేతనం అందించాలని ఈ సందర్భంగా వారు కోరారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఆసిఫాబాద్ జిల్లా తరపున ఈ వినతిపత్రం అందజేసినట్లు నాయకులు తెలిపారు. సామాజిక సామరస్యం, శాంతిని ప్రబోధించిన బుద్ధుని జయంతిని ప్రభుత్వం గుర్తించాలని కోరారు.ఉపాధ్యక్షులు వినేష్ ఉప్రే, సమత సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, ఆర్గనైజర్ ఉప్రే రోషన్ పాల్గొన్నారు. దుర్గం దుర్గాజీ, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, సమాజ్ అధ్యక్షులు దుర్గం శ్యామ్ రావు, లహుజి, రాజేశ్వర్ ఉప్రే, జాదే కచ్చురు, ఉప్రే ప్రకాష్, చునార్కర్ విఠల్, బలవంత్ ఉప్రే పాల్గొన్నారు.

## టెండర్ జాప్యంతో 220 కుటుంబాల ఉపాధికి గండి

**ప్రజాపక్షం / మందమర్రి :** టెండర్ల ప్రక్రియలో జాప్యం చేస్తూ కార్మికుల కుటుంబాలను వీధిన పడేయడాన్ని సహించబోమని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ హెచ్చరించారు. మందమర్రి డివిజన్ పరిధిలోని ఎస్ అండ్ పిసి ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల టెండర్ గడువు ముగిసి నెల రోజులు గడిచినా, కొత్త టెండర్లు పిలవకపోవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. తక్షణమే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి 220 మంది కార్మికులకు తిరిగి విధులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం వల్ల వందలాది కుటుంబాలు ఉపాధి కోల్పోయి ఆర్థికంగా చితికిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారం కోసం అధికారులను కలిసినా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు.

## నేడు సిర్పూర్‌టి దర్గా షాపుల వేలంపాట



**ప్రజాపక్షం / సిర్పూర్ టి :** సిర్పూర్ టి మండల కేంద్రంలోని హజ్రత్ సయ్యద్ తాలిబ్ అలీ షా బాబా దర్గా వద్ద నిర్వహించనున్న 81వ వార్షిక ఉర్సు ఉత్సవాల సందర్భంగా తాత్కాలిక షాపుల కోసం ఆదివారం వేలంపాట నిర్వహించనున్నారు. ఏప్రిల్ 5వ తేదీ సాయంత్రం 5 గంటలకు దర్గా పరిసరాల్లో ఈ వేలం ఉంటుందని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నెల 27, 28 తేదీలలో ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయని పేర్కొన్నారు. ఆసక్తి గల వ్యాపారులు, స్థానికులు ఈ వేలంపాటలో పాల్గొని షాపులను పొందవచ్చని కమిటీ ప్రతినిధులు కోరారు. ఉత్సవాల సమయంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, వ్యాపార అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు ఉర్సు ఉత్సవ కమిటీ అధ్యక్షులు షేక్ సమీర్, ఉపాధ్యక్షులు అబ్దుల్ రషీద్‌లను సంప్రదించవచ్చని తెలిపారు.

## మంగిలో మూడు నెలల సన్నబియ్యం పంపిణీ



**ప్రజాపక్షం / తిర్యాని :** కొమురం భీం జిల్లా తిర్యాని మండలం మంగి గ్రామపంచాయతీలో ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన మూడు నెలల సన్నబియ్యాన్ని శనివారం పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ వినోద్, సేల్స్‌మెన్ తుంరం చిత్రు ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు ఈ బియ్యాన్ని అందజేశారు. ఎండాకాలంలో పేద ప్రజలకు ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ ముందస్తు చర్యలు తీసుకుందని సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మూడు నెలల కోటాను ఒకేసారి పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి కుటుంబానికి అవసరమైన సరుకులు సమయానికి అందేలా చర్యలు తీసుకుంటున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల పక్షాన నిలుస్తుందని స్పష్టం చేశారు. ఆహార ధాన్యాల కొరత రాకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి ఆపరేషన్లతో వేల మందికి చూపు వెలుగు

### డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, కొత్తపల్లి అనిత

**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి ఆపరేషన్ల ద్వారా వేల మందికి చూపు వెలుగును అందిస్తున్నట్లు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, డాక్టర్ కొత్తపల్లి అనిత తెలిపారు. మంగళవారం కిమ్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో నిర్వహించిన ఉచిత కంటి పరీక్షల్లో ఎంపికైన 12 మంది క్యాటరాక్ట్ రోగులను ఆపరేషన్ నిమిత్తం బెల్లంపల్లి లయన్స్ కంటి ఆసుపత్రికి పంపించారు. వీరికి రవాణా, భోజన సదుపాయాలను సొసైటీ ఖర్చులతోనే కల్పించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత తొమ్మిదేళ్లుగా వేల మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించామని పేర్కొన్నారు. పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, లబ్ధి పొందిన వారు మరికొందరికి ఈ సమాచారాన్ని అందించి ప్రోత్సహించాలని కోరారు. సామాజిక సేవలో భాగంగా ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. గోపి, కిమ్స్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పశువులకు ఉచిత టీకాలు



ప్రజాపక్షం/మాక్లూర్ : మండలంలోని మామిడిపల్లి, మదన్‌పల్లి తండా గ్రామాల్లో పశు వైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఆవులకు, గేదెలకు జాతీయ ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం మండల పశు వైద్యాధికారిని డాక్టర్ ఉమామ సహేర్ నిర్వహించారు. పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు సర్పంచ్ లత, ఉపసర్పంచ్ చిరంజీవి వేసి ప్రారంభించి మాట్లాడారు. రైతులందరూ పశువులకు టీకాలు వేయించాలన్నారు. వాతావరణ మార్పులతో పశువులు అనారోగ్యానికి గురి కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు లింగన్న, రిటైర్డ్ ఆర్మీ రవి, వైద్యసిబ్బంది వినీత, అహ్మద్, పాషా, రవిసికిందర్, గోపాలమిత్రలు సుధీర్, పాడి పెంపకందారులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ పేదలకు వరం



ప్రజాపక్షం/ఆర్మూర్ : పేదప్రజలకు సిఎం రేవంత్ ప్రభుత్వం అందిస్తున్న సిఎంఆర్ఎఫ్ ఒక వరంలా మారిందని సర్పంచ్ పార్దేమ్ మనీషా సంజీవ్ అన్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మండల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఎస్‌కె చిన్నారెడ్డి చొరవతో మండలంలోని పల్లె హరి పూర్ గ్రామంలో శనివారం గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం గ్రామానికి చెందిన మేక సుమలతకు గ్రామసర్పంచ్ మనీషా సంజీవ్, ఉపసర్పంచ్ ఎస్ రవి చేతుల మీదుగా 22 వేల చెక్కులను అందించి మాట్లాడారు. పేదలకు ఆస్పత్రుల ఖర్చులకు ప్రభుత్వం ఆసరా కావటం గొప్ప విషయమన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ఈ పథకంతో పేదలకు కోట్ల రూపాయలు వెచ్చించి ఆదుకోవటం జరుగుతుందన్నారు. చెక్కులు జారీ చేసిన ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు రామ్సన్, ధర్మయ్య, సంతోష్, సుధాకర్, నరేష్, చిన్ని పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ : నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో గుర్తు తెలియని వ్యక్తి మరణించారని, వ్యక్తి గురించి ఏమైనా సమాచారం ఎవరికైనా తెలిస్తే 1వ టౌన్ పోలీసు స్టేషన్ నిజామాబాద్‌లో సంప్రదించాలని 1వ టౌన్ ఎస్‌హెచ్ఓ రఘుపతి తెలిపారు. వివరాల్లోకి వెళితే... నిజామాబాద్‌లో ఈనెల 1వ తేదీన ఉదయం 7.40 గంటలకు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి రేకుల షెడ్డు వద్ద ఒక గుర్తు తెలియని వ్యక్తి కిందపడి ఉండగా పక్కన ఉన్నవారు అతన్ని గమనించి పోలీసు వారికి సమాచారం ఇవ్వగా పేషెంట్ కేర్ వాళ్లు ప్రభుత్వ హాస్పిటల్ నిజామాబాద్‌కు చికిత్స గురించి తరలించారు.

# పేకాట స్థావరంపై మెరుపుదాడి నలుగురి అరెస్టు

ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ : పోలీసు కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు సిసిఎస్ ఏసిపి మస్తాన్ అలీ ఆధ్వర్యంలో సిసిఎస్ సిబ్బంది పేకాట స్థావరంపై మెరుపుదాడి నిర్వహించి నలుగురు వ్యక్తులను నగదు రూ. 10,940 స్వాధీనం చేసుకున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే... జక్రాన్‌పల్లి పోలీసుస్టేషన్ పరిధిలోని కలిగోట్ గ్రామ శివారులో నడుస్తున్న పేకాట స్థావరంపై శనివారం దాడిచేసి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వీరి నుండి నాలుగు వాహనాలు, మూడు సెల్‌ఫోన్లు రూ. 10,940 నగదు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వ్యక్తులను, స్వాధీనం చేసుకున్న వస్తువులను తదుపరి చట్టపరమైన చర్యల కోసం జక్రాన్‌పల్లి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓకి అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.



# ఖేలో ఇండియా స్టేట్ లీగ్ విద్యార్థినీల ప్రతిభ

ప్రజాపక్షం/ఎడపల్లి: ఖేలో ఇండియా స్టేట్ లీగ్(అస్మిత) 202526 పోటీల్లో నిజామాబాద్ జిల్లా క్రీడాకారిణులు అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లా కీర్తి పతాకాన్ని రాష్ట్ర స్థాయిలో ఎగురవేశారు. మార్చి 14, 15వ తేదీల్లో నిర్మల్ జిల్లాలోని బైంసా వేదికగా జరిగిన ఈ హోరాహోరి పోరులో జిల్లా క్రీడాకారిణులు పతకాలతో తిరిగి వచ్చారు. ఈ పోటీల్లో సండా, తావోలు విభాగాల్లో జిల్లా క్రీడాకారిణిలు సత్తాచాటారు. ముఖ్యంగా జైతాపూర్ జడ్పీ హెచ్‌ఎస్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎమ్మెస్సీ ఫారం నివాసిని ఆఫియా జబీన్ సండా విభాగంలో అద్భుతమైన పోరాట పటిమను ప్రదర్శించి రజత పతాకాన్ని కైవసం చేసుకున్నారు. విజేతగా నిలిచిన ఆఫియా జబీన్‌ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. క్రీడాకారుల ఈ విజయ ప్రస్థానంలో శిక్షకుల కృషి వెలకట్టలేనిదని, వారి సరైన మార్గదర్శకత్వం వల్లే క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో రాణించగలిగారని కొనియాడారు. జైతాపూర్ పాఠశాల విద్యార్థిని సాధించిన ఈ విజయం ఆ పాఠశాలకే కాకుండా జిల్లా మొత్తానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ ఫలితాలు యువ క్రీడ పట్ల యువతలో పెరుగుతున్న ఆసక్తిని, క్రీడాకారుల అంకితభావాన్ని చాటిచెబుతున్నామని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎడపల్లి శివారులో ఘోర రోడ్డు ప్రమాదం

### డివైడర్‌ను ఢీకొట్టిన తుఫాన్ వాహనం

ప్రజాపక్షం/ఎడపల్లి: నిజామాబాద్ బోధన్ ప్రధాన రహదారిపై శనివారం తెల్లవారు జామున రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఎడపల్లి మండలం సాటాపూర్ గేట్ సమీపంలో అతివేగంతో వెళ్తున్న ఒక తుఫాన్ వాహనం నియంత్రణ కోల్పోయి రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఐదుగురు ప్రయాణికులు గాయపడగా, ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. మహారాష్ట్ర నుంచి నిజామాబాద్ వైపు వెళ్తున్న ఎంహెచ్ దాటికి వాహనం ముందు భాగం తీవ్రంగా దెబ్బతిన్నది. ఈ ప్రమాద సమయంలో వాహనంలో ఉన్న వారంతా నిజామాబాద్‌లోని చంద్రశేఖర్ కాలనీకి చెందిన వారిగా గుర్తించారు. అలిత అనే మహిళకు తీవ్ర గాలయ్యాయి. మరో ఐదుగురు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే గమనించిన స్థానికులు హుటాహుటిన సహాయక చర్యలు చేపట్టారు. వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి, క్షతగాత్రులను నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. డ్రైవర్ నిద్రమత్తులోకి జారడమే ప్రమాదానికి కారణమై ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు.



# అలీసాగర్ ఫిల్టర్ బెడ్‌ను సందర్శించిన నగర మేయర్

ప్రజాపక్షం/ఎడపల్లి: నిజామాబాద్ పట్టణ ప్రజలకు త్రాగునీటికి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటామని, పట్టణ జనాభా అవసరాలకు అనుగుణంగా ఫిల్టర్ బెడ్ల పనితీరుని మెరుగుపరుస్తామని నిజామాబాద్ నగర్ మేయర్ కూరగాయల ఉమారాణి పేర్కొన్నారు. శనివారం ఎడపల్లి మండలంలోని అలీసాగర్ ఫిల్టర్ బెడ్‌ను అలీసాగర్ రిజర్వాయర్ ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరానికి పంపిణీ అవుతున్న త్రాగునీటి సరఫరాను పరిశీలించారు. అలీసాగర్ చెరువు నుంచి ట్యాంకులకు వచ్చే నీటిని ట్యాంక్‌లలో క్లోరినేషన్ విధానాన్ని, నీటి శుద్ధి తీరును ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ ఇటీవల చోరీకి గురైన ఫిల్టర్ ఎలాగురైందని సిబ్బందిని ప్రశ్నించారు. దీనిపై కమీషనర్‌కు ఫిర్యాదు చేయడం జరుగుతుందని, ఈ మేరకు పనిచేస్తున్న సిబ్బందికి సూచనలు చేశారు. పెరుగుతున్న నగర జనాభాను దృష్టిలో పెట్టుకొని, అవసరాలను గుర్తించి తగు చర్యలు చేపడతామని ఆమె తెలిపారు. ఆమె వెంట మున్సిపల్ డీఈ ఆనంద్ సాగర్, ఎఈ శంకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. దాంట్లో భాగంగా ఎడపల్లి మండలం ముదిరాజ్ కమిటీ ఆధ్వర్యంలో మేయర్ దంపతులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సున్నపు ఒడ్డెన్న, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, జనార్ధన్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి గుండు శ్రీనివాస్, ముదిరాజ్ సంఘం నాయకులు పెద్దలు పాల్గొన్నారు.



# దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు పునరంకితం కావాలి

ప్రజాపక్షం/ఎడపల్లి: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలను ఉధృతం చేయాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు గుమ్మల గంగాధర్ పిలుపునిచ్చారు. శనివారం ఎడపల్లి మండల కేంద్రంలోని యూనియన్ కార్యాలయంలో దొడ్డి కొమురయ్య, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ.. నాడు నిజాం నిరంకుశత్వానికి, దేశ్‌ముఖ్‌ల అరాచకాలకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో దొడ్డి కొమురయ్య ప్రాణత్యాగం చిర స్మరణీయమని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం బోధన్ మండల ప్రధాన కార్యదర్శి సుల్తాన్ సాయిలు, మండల నాయకులు కాశ రవి, శ్రీపతి, మల్లేష్, సిద్ధ పోశెట్టి, సుదర్శన్, హన్మండ్లు, డి.నరేందర్, ఆనంద్ కుమార్, నర్సయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై వేధింపులు యువకుడిపై పోక్సో కేసు



ప్రజాపక్షం / కెరమెరి : మైనర్ బాలికను లైంగిక వేధింపులకు గురి చేసిన యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ మధుకర్ తెలిపారు. రెబ్బెన మండలంలోని నార్లపూర్ గ్రామానికి చెందిన సాయికృష్ణ గత కొన్ని రోజులుగా కెరమెరి మండలానికి చెందిన ఓ మైనర్ బాలిక పాఠశాలకు వెళ్తుండగా వెంటపడటంతో పాటు ఫోన్ చేసి వేధింపులకు పాల్పడ్డాడు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ప్రేమ పేరుతో బాలికల వెంటపడి వేధింపులకు గురి చేసే ఆకతాయిలపై కఠిన చర్యలు ఉంటాయని ఎస్ఐ హెచ్చరించారు. అమ్మాయిలను ఎవరైనా వేధిస్తే నిర్భయంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శుభాకాంక్షలు

ప్రజాపక్షం/భీమ్‌గల్ : ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ సంస్థ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ కవితారెడ్డిని బాల్కొండ మండల అధ్యక్షులు గున్నాల వెంకటేష్‌గౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారికి పూలమాలలు అందజేసి శాలువతో సన్మానించామన్నారు. ఆమె నాయకత్వంలో ఆరోగ్య రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి : మండల కేంద్రంలోని పలువురు లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. కొత్తపల్లి దేవాయి రూ.32 వేలు, కొంటికంటి లక్ష్మీ కి రూ.53 వేలు, కొమ్ముల రాజ్‌కుమార్‌కు రూ.13500 ల విలువైన చెక్కులు అందజేసి మాట్లాడారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ప ని చేస్తోందన్నారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచిన సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులు సుంకెట రవి, నాయకులు ప్రసాద్, గణేష్, నల్ల సాయికుమార్, సంపంగి నాగరాజు, జగదీష్, అబ్దుల్ అజర్ పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి : మండలంలోని ఉప్లూర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్ పీఏసీ అధ్యక్షులు రమన్‌కుమార్ మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించి మాట్లాడారు. రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సకాలంలో ధాన్యం కొనుగోలు చేసి డబ్బులు త్వరగా రైతుల ఖాతాలో జమ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ బుచ్చన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకెట రవి, గ్రామకమిటీ అధ్యక్షులు జెల్ల సదానంద్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కొమ్ముల రవీందర్, ఏఈఓ రమేష్, పీఏసీఎస్ కార్యదర్శి శంకర్, నాయకులు ఏలేటి మోహన్‌రెడ్డి, భాస్కర్, తిరుపతిరెడ్డి, రాజేశ్వర్, సత్యం, సాదుల్లా, నరేష్, అజయ్ రైతులు పాల్గొన్నారు.

## ఎడపల్లిలో వెలగని సెంట్రల్‌పై ఎంపిఒకు వినతి

ప్రజాపక్షం/ఎడపల్లి: ఎడపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సెంటర్ లైటింగ్ వ్యవస్థ నిరుపయోగంగా మారిందని, విద్యుత్ తీగలు బయటకు వచ్చి ప్రమాదకరంగా ఉన్నాయని సామాజిక కార్యకర్త పురం శేఖర్ ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఆయన ఎడపల్లి మండల పరిషత్ అధికారికి వినతి పత్రం అందచేశారు. రూర్బన్ పథకం కింద లక్షలాది రూపాయాల వ్యయంతో ఏర్పాటు చేసిన సెంటర్ లైటింగ్ గత రెండేళ్లగా మరమ్మతులకు నోచుకోలేదని, గత కొన్ని నెలలుగా లైట్లు పూర్తిగా వెలగకపోవడంతో గ్రామం అంధకారంలో మగ్గుతోంది. సెంటర్ లైటింగ్ స్తంభాలకు సంబంధించిన విద్యుత్ వైర్లు బయటకు వచ్చి వేలాడుతున్నాయి. వర్షం పడినప్పుడు విద్యుత్ షాక్ వచ్చే అవకాశం ఉందని, తద్వారా పశువులకు, చిన్నారులకు ప్రాణాపాయం పొంచి ఉందని శేఖర్ పేర్కొన్నారు. రాత్రి సమయాల్లో లైట్లు లేకపోవడంతో వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

# మంత్రి సీతక్కపై తప్పుడు ఆరోపణలు సిగ్గు చేటు

**ప్రజాపక్షం/ములుగు:** ములుగు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న సీతక్క మీద బురద చల్లడం సిగ్గుచేటని ములుగు జిల్లా కార్మిక శాఖ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు రాజకీయ ఎదుగుదల కోసం తప్పుడు ఆరోపణలు చేయడం బుద్ధి తక్కువ చర్య అన్నారు. మేడారం జాతరను ఎంతో అభివృద్ధి పరుస్తుంటే ప్రజల్లో తప్పుగా ప్రచారం చేస్తున్నారన్నారు. సీతక్క మేడారం గుడి ఆవరణ మొత్తమే 100 కోట్లతో నిర్మిస్తే రెండు వందల ఓట్లు ఎలా దోచుకుంటారో చెప్పాలని ప్రశ్నించారు. రాజకీయ లబ్ధి కోసం మేడారం జాతర పూజారి రమేష్ కుమారుడి దగ్గరుకు వెళ్ళి కావాలని సీతక్కపై తప్పుడు ఆరోపణలు తప్పుడు ప్రచారాలు చేయడం సరైంది కాదన్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ దేవతల గద్దెల వద్ద ప్రమాదానికి గురైన పూజారి రమేష్ కుమారుడిని సీతక్క పరామర్శించి తన స్వంత ఖర్చులతో వైద్యం చేయిస్తానని చెప్పారని తెలిపారన్నారు. అభివృద్ధి జరుగుతుంటే ఓర్చుకోలేని బిఆర్ఎస్ నాయకులు కావాలనే ప్రజలను భయాందోళనలకు గురిచేసి ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించడం మానుకొని బుద్ధిగా ఉంటే మీ భవిష్యత్తు బాగుంటుందని మరోసారి హెచ్చరిస్తూ సీతక్క జోలికి, మా ప్రజల జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# ప్రమాదాన్ని కూడా పాలకులకు అంటగట్టే నీచమైన బుద్ధిని వీడాలి

**ప్రజాపక్షం/తాడ్వాయి:** ప్రమాదం జరిగితే ప్రమాదాన్ని కూడా పాలకులకు అంటగట్టే నీచమైన బుద్ధిని వీడాలని జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జి కర్రి నాగేంద్రబాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదం జరిగితే ప్రభుత్వం చేసింది అనే విధంగా బిఆర్ఎస్ నాయకుల ప్రచారం చేస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ నిత్యం ఏదొక విధంగా ప్రభుత్వంపైన మంత్రి సీతక్క బురద జల్లాలనే పద్దతి మార్చుకోవాలని, గతంలో కూడా బిఆర్ఎస్ పార్టీ ఉనికి లేదని శవ రాజకీయాలు చేశారు. ఈనాడు కూడా యాధృచ్చికంగా ఇన్సిడెంట్ జరిగితే స్వార్థ రాజకీయం కోసం దొరలు వారి స్వలాభం కోసం చిల్లర రాజకీయం చేయడం సిగ్గు చేటు అని అన్నారు. ప్రమాదానికి గురై, అంగవైకల్యంతో తల్లడిల్లుతున్న చిన్నారిని చూసి కంటతడి పెట్టాల్సింది పోయి పార్టీ ఉనికి కోసం రాజకీయ స్వలాభం కోసం మీ సోషల్ మీడియాలో మెస్సేజ్‌లు పెట్టి కృత్రిమ ఆనందం పొందడం ఎంత నీచాతినీచం ఇదేనేమో బిఆర్ఎస్ అంటేనే బరి తెగింపు రాజకీయ సమితి పార్టీ అని అన్నారు. ఇకనైనా వాస్తవాలను ప్రజలకు తెలిసేలా సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలి తప్పా కానీ పైశాచిక ఆనందం కోసం కాదని కర్రీ నాగేంద్రబాబు అన్నారు.

# ఆపిల్ ఫార్మసి మెడికల్ డ్రగ్గిస్టు సెంటర్ ప్రారంభం

**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలకేంద్రంలోని అంబేద్కర్ సమీపంలో ప్రొ,భూక్య రాజుకు చెందిన ఆపిల్ ఫార్మసి మెడికల్ డ్రగ్గిస్ట్ సెంటర్‌ను శనివారం శాలపల్లి సర్పంచ్ కూరపాటి అశోక్,లోక్య తండ సర్పంచ్ మురావత్ సాంబయ్య తదితరులు టెంకాయ కొట్టి రిబ్బన్ కట్‌చేసి ప్రారంబించారు,ఈసంధర్భంగా రాజు మాట్లాడుతూ మండలంలోని నిరరు పేదలకు నాణ్యమైన మెడిసిన్‌తో పాటు వైద్య సదుపాయం కూడా అందుబాటులో ఉంటుందని మండల ప్రజలు ఈసదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో మాజీసర్పంచ్ కాయిత మాధవరెడ్డి,మురావత్ లక్ష్మణ్‌నాయక్,మురావత్ రాజు,లింగయ్య రాజు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజుల రియంబర్స్మెంట్ పథకం రద్దుకు కుట్ర



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీ విద్యార్థుల ఉన్నత చదువుకు భరోసా కల్పించడానికి 2008లో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తో పోరాడి, ఫీజుల రియంబర్స్మెంట్ పథకాన్ని సాధించుకున్నమని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత గత టిఆర్ఎస్ ప్రభుత్వం నుండి నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వరకు సంపాదించుకున్న ఫీజుల రియంబర్స్మెంట్ పథకాన్ని నీరుగారుస్తున్నాయని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల విషయంలో గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కంటే తెలంగాణ రాష్ట్రంలోనే తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఎమ్మెల్యే సీటు నుండి మొదలుకొని సీఎం సీటు వరకు ఒకే సామాజిక వర్గానికి చెందినవారు ఏలుతున్నారని, బీసీలకు కనీసం చదువుకోడానికి కూడా అవకాశం కల్పించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా ఫీజుల రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో 22 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారనీ, వేలాదిమంది విద్యార్థుల ఫీజులు చెల్లించలేక ఉన్నత విద్యకు దూరం అవుతున్నారన్నారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూనే, ఇంకొక వైపు ఫీజుల రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేయడానికి కుట్రలు చేస్తుందన్నారు. ఈ తీర్పు పేద విద్యార్థుల ఉన్నత చదువులకు గుదిబండలా మారుతుందని ఆయన అన్నారు.నిన్న రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పు బీసీలను తీవ్ర గందరగోళంలోకి నెట్టివేసిందని, రాష్ట్ర ప్రభుత్వానికి బీసీల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే హైకోర్టు తీర్పుపై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క స్పందించి ఫీజుల రియంబర్స్మెంట్ విషయంలో ప్రభుత్వ వైఖరినీ స్పష్టంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. హైకోర్టు తీర్పు దరిమిల ఫీజుల రియంబర్స్మెంట్ పథకాన్ని రక్షించుకోవడం కోసం బీసీ సమాజం పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధం కావాలని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు.

# ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ తో మరింత చేరువలోకి న్యాయం




**ప్రజాపక్షం/వెంకటాపూర్:** ములుగు జిల్లా ఎస్ పి సుదీర్ కేకన్ యొక్క ఆదేశాల మేరకు ప్రజలకు మరింత చేరువగా, వేగవంతంగా పారదర్శకంగా పోలీస్ సేవలను అందించాలనే లక్ష్యంతో సీరియస్ నేరాలలో 'ఆన్‌సైట్ ఎఫ్ ఐ ఆర్ విధానాన్ని అమలు చేస్తున్నామని వెంకటాపూర్ ఎస్సై చల్లా రాజు తెలిపారు.మండల ప్రజలకు మరింత సౌకర్యవంతమైన సేవలను అందించేందుకు "ఆన్‌సైట్ ఎఫ్ ఐ ఆర్ విధానాన్ని అమలు చేస్తోందని బాధితులు హత్య,అత్యాచారం,దోపిడీ / చోరీ, కిడ్నాప్,మహిళలు, చిన్నారులపై నేరాలు,రోడ్డు ప్రమాదాలు, ఎస్సీ ఎస్టీ, బాల్యవివాహాలు, ర్యాగింగ్ వంటి సీరియస్ నేరాల్లో బాధితులు పోలీస్టేషన్‌కు రావాల్సిన అవసరం లేకుండా, ఎక్కడ ఉంటే అక్కడ బాధితుల నివాసం, హాస్పిటల్, రక్షణ ప్రదేశం, సంఘటన చోటుచేసుకున్న ప్రదేశంలోనే పోలీసు అధికారులు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేస్తారని చెప్పారు. సంఘటన స్థలంలోనే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడం ద్వారా ఆధారాలు సేకరణ వేగంగా నిందితులను త్వరగా పట్టుకునే అవకాశం ఉంటుందిని ఈ సేవ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు, మహిళలకు, వృద్ధులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. దీని ద్వారా సమయం ఆదా అవడంతో పాటు, బాధితులకు తక్షణ సహాయం అందుతుందని, ప్రజలు ఎలాంటి సంఘటన జరిగినా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని 'ఆన్‌సైట్ ఎఫ్ ఐ ఆర్ ద్వారా మీ వద్దకే వచ్చి సేవలు అందిస్తామని ఇది ప్రజల నమ్మకాన్ని పెంచే దిశగా తీసుకున్న కీలక నిర్ణయం. ప్రతి ఒక్కరూ ఈ సేవను వినియోగించుకొని న్యాయం పొందాలని,ములుగు జిల్లా పోలీసు ప్రజల భద్రత, సౌకర్యమే లక్ష్యంగా మరిన్ని వినూత్న సేవలను అమలు చేయడానికి కట్టుబడి ఉన్నామని వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు తెలిపారు.

# హేమ హ్యుందయ్‌లో కొత్త కార్లు విడుదల




**ప్రజాపక్షం/వరంగల్‌టౌన్:** వరంగల్ నగరం ములుగు రోడ్ లోని హేమ హ్యుందయ్ కారు షోరూమ్ నందు ఎస్ బీఐ ఆర్ఎం అబ్దుల్ రహీమ్ షేక్,హెచ్ డి ఎఫ్ సీ ములుగు రోడ్ బ్రాంచ్ మేనేజర్ జి. రమేష్, కార్ షోరూం మేనేజింగ్ డైరెక్టర్ యుగంధర్ కొత్త కార్లు ఎక్స్‌టర్,వెర్నా కార్లను మార్కెట్లోకి విడుదల చేశారు.ఈ సందర్భంగా షో రూమ్ మేనేజింగ్ డైరెక్టర్ యుగందర్ మాట్లాడుతూ న్యూ ఎక్స్ టర్ కొత్త బోల్డ్ డిజైన్, స్పోర్టీ లుకింగ్, సిక్స్ ఎయిర్ బ్యాగ్స్, ఏబిఎస్, ఈఏడి డాష్ కెమెరా లాంటి అత్యాధునిక ఫ్యైచర్లను కలిగి ఉందన్నారు. అలాగే వెర్నా ప్రీమియం డిజైన్ పవర్ ఫుల్ ఫర్మామెన్స్, లెవల్2 ఆడాస్, బూట్ స్పేస్ 528 లీటర్లు, 8 వే డ్రైవర్ సీట్, ఎలక్ట్రికల్ అడ్జెస్టెంట్ లాంటి అదునాతన ఫీచర్లను కలిగి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు శ్రీదర్, పృద్వీ, మేనేజర్ మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ, లింగ ఎంపికపై కఠిన చర్యలు



**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గర్భంలో ఉన్న శిశువు లింగ నిర్ధారణ, లింగ ఎంపిక వంటివి చట్ట విరుద్ధ చర్యలను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. దీని కోసం కమిషనరేట్ పరిధిలో కట్టుదిట్టంగా చట్టాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. గర్భంలోని శిశువు లింగాన్ని తెలుసుకోవడం, తెలియజేయడం, లేదా ఆ ఆధారంగా గర్భస్రావం చేయించడం వంటి చర్యలు సమాజానికి తీవ్రమైన ముప్పుగా మారుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా ఆడ శిశువుల సంఖ్య తగ్గడానికి దారితీస్తున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వరంగల్ కమిషనరేట్ పరిధిలోని అన్ని అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లు తప్పనిసరిగా చట్టబద్ధమైన రిజిస్ట్రేషన్తోనే పనిచేయాలని, నిబంధనలను పూర్తిగా పాటించాలన్నారు. ఎక్కడైన లింగ నిర్ధారణ జరిగినట్టు గమనిస్తే పోలీస్ స్టేషనుకు లేదా డయల్ 100, ఎస్. బి 8712685257 కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఆడపిల్లల సంరక్షణ, లింగ సమానత్వం కాపాడటం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు.

# రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి



**ప్రజాపక్షం/పరకాల :** రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని,రైతులకు ఇబ్బందులు లేకుండా ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు నందు పరకాల పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.రైతులు దళారులను నమ్మి మొసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే కనీస మద్దతు ధర క్వింటాల్ కి 2400 రూ లభిస్తుందని అన్నారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు తెలిపారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నారని అన్నారు. రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు.

# బాలుడి ప్రమాదాన్ని రాజకీయం చేస్తున్న బిఅర్ఎస్ నాయకులు



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** బాధిత కుటుంబాన్ని పరామర్శించేదిపోయి వారి రాజకీయ ఎదుగుదలకోసం బాలుడి ప్రమాదాన్ని అడ్డు పెట్టుకొని రాజకీయం చేయడం సిగ్గు చేటు అని మేడారం అభివృద్ధికి వంద కోట్లు ఖర్చు అయితే 200 కోట్లు దోచుకున్నారు అనడానికి సిగ్గుండాలి మీ దగ్గర ఆధారాలు ఉంటే చర్చకు రండి మేము సిద్ధం వనదేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మ సన్నిధిలో తేల్చుకుందాం ములుగు జిల్లా ను అభివృద్ధి పరుస్తున్న మంత్రి సీతక్క మీద బురద చల్లే ప్రయత్నం చేయడం దిక్కుమాలిన చర్య మీ రాజకీయ లబ్దికోసం మేడారం పూజారి సిద్దబోయన రమేష్ కుమారుడి దగ్గరికి వెళ్లి కావాలని మంత్రి సీతక్క మీద తప్పుడు ప్రచారాలు చేయడం మంచిది కాదు మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద ప్రమాదానికి గురైన పూజారి సిద్దబోయిన రమేష్ కుమారుడిని పరామర్శించి మంత్రి గారి సోంత ఖర్చులతో వైద్యం అందిస్తామని చెప్పారు కావాలని బీఆర్ఎస్ నాయకులు మేడారం అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభమైన నుండి నేటి వరకు సత్య ప్రచారాలు తప్పుడు ఆరోపణలు చేస్తూ వనదేవతల జాతరను రాజకీయంగా వాడుకుంటున్నారు సీతక్క గారి మీద మా ప్రజా ప్రభుత్వం మీద తప్పుడు ప్రచారాలు ఆరోపణలు చేస్తూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తూ న్నారని అన్నారు ప్రజా ప్రభుత్వం గురించి సీతక్క గురించి ప్రజల వద్ద తప్పుడు ప్రచారం చేస్తే నమ్మే పరిస్థితిలో ఎవరు లేరు అని చింత క్రాంతి అన్నారు.

# తూకాలు, కొలతలపై ఆకస్మిక తనిఖీలు

## నిబంధనలు పాటించని వారిపై కేసులు నమోదు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ జిల్లాలో జిల్లా లీగల్ మెట్రోలజీ అధికారి కె మనోహర్ వివిధ ప్రాంతాల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్పిజి గ్యాస్ ఏజెన్సీలలో గ్యాస్ సిలిండర్ల తూకాన్ని తిరిగి తూకం వేసి పరిశీలించారు. తనిఖీలలో భాగంగా గ్యాస్ సిలిండర్ల తూకం సరిగానే ఉన్నట్లు గుర్తించారు. అలాగే తూకం యంత్రాలను సరిచూసి, ముద్ర వేయించుకోకుండా వినియోగంలో ఉంచిన రెండు సందర్భాల్లో కేసులు నమోదు చేశారు. ఇదే సందర్భంగా కిరాణా దుకాణాల్లో విక్రయిస్తున్న నూనె ప్యాకెట్ల తూకాలను కూడా పరిశీలించగా అవి సరిగా ఉన్నట్లు గుర్తించారు. అయితే తుకాలు, కొలతలకు సంబంధించిన నిబంధనలు పాటించని వ్యాపారులపై మొత్తం ఐదు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. వినియోగదారులు కొనుగోలు చేసే వస్తువుల తూకంలో ఏవైనా తేడాలు గమనించినట్లయితే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని జిల్లా లీగల్ మెట్రోలజీ అధికారి మనోహర్ సూచించారు.